## బిజెపి, బిఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం!



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 06 మే, 2024 | పేజీలు : 06


### పొరపాట్లకు తావులేకుండా

# ఇవిఎంల కమీషనింగ్ పూర్తి చేయాలి



రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావిణ్య

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** పొరపాట్లకు తావులేకుండా ఈవీఎంల కమీషనింగ్ పూర్తి చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. ఆదివారం వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లోని ఈవీఎం గోదాంలో నిర్వహిస్తున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం, వివి పాట్, సియూల కమీషనింగ్ ప్రక్రియను కేంద్ర ఎన్నిలక సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్, ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్‌తో కలిసి కలెక్టర్ ప్రావిణ్య పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన 279 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన 20శాతం రిజర్వ్‌తో కలుపుకోని 1046 బ్యాలెట్ యూనిట్‌లు, 348 కంట్రోల్ యూనిట్‌లు, 390 వివిపాట్‌లను 32 టెబుల్స్ ద్వారా కమీషనింగ్, అదేవిధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన 230 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (20 శాతం రిజర్వుతో కలుపుకోని) 862 బ్యాలెట్ యూనిట్‌లు, 287 కంట్రోల్ యూనిట్‌లు, 322 వివి పాట్‌లను 21 టెబుల్స్ ద్వారా కమీషనింగ్ నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ నియోజకవర్గ తూర్పు, వర్ధన్నపేట, వర్ధాల సహ రిటర్నింగ్ అధికారులు అశ్విని తానాజీ వఖేడే, సిదం దత్తు, తహసీల్దార్‌లు మహ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్ రావు, విజయ్, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మా బిడ్డని ఆదుకోండి...

# ఓ తల్లి వేడుకోలు

**ప్రజాపక్షం/జఫర్గఢ్:** మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కుంభోజి మహేశ్వర్ కుమారుడు మాధవన్‌కు గౌచర్ డిసీస్1 అనే వ్యాధిగా హైధరాబాద్ నిలోఫర్, నిమ్స్ హాస్పిటల్ వైద్యులు నిర్ధారించారు. ఈ వ్యాధి లక్షలలో ఒకరికి వచ్చే అరుదైన వ్యాధి. ఈ వ్యాధికి ఎటువంటి చికిత్స లేదు.



ఈ వ్యాధికి ఎంజైమ్ రిప్లేస్‌మెంట్ థెరపీ చికిత్స ద్వారా నెలకు రెండు ఇంజక్షన్లు వేయాల్సి ఉంపందని డాక్టర్లు తెలిపారు. అలా ఆ ఇంజక్షన్స్ బాబు జీవితకాలం మొత్తం వేయాల్సి ఉంటుందని వారు నిర్ధారించారు. ఇంజక్షన్ ఖరీదు సంవత్సరానికి రూ.24లక్షలుగా వారు తెలిపారు. ఈ వ్యాధికి హైధరాబాద్‌లోని రెయిన్బో హాస్పిటల్ డాక్టర్లు ఈ వ్యాధికి మరో శాశ్వత చికిత్స ఒకటి ఉందని దాని పేరు బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ అని, ఈ ట్రీట్‌మెంట్‌కు బాబుకు రూ.25లక్షల వరకు ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపారు. వీరి ఆర్థిక పరిస్థితి బాగా లేనందున మా బాబు చికిత్సకు ఆర్థికంగా సహాయం చేయాలని బాబు తల్లిదండ్రులు దాతలను కోరుతున్నారు. దాతలు ఎవరైనా ఉంటే 8008952399 నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు.

### పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని

# తనిఖీ చేసిన కలెక్టర్

#### 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతిని :** ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలోని సింగరేణి మినీ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న ఈవిఎమ్ కమిషనింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కమిషనింగ్ చేసే ముందు ప్రతి ఈవిఎమ్‌ను, వివి ప్యాట్ లను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏ ఒక్క చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా చేపట్టాలని తెలిపారు. బియూలలో అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేలా బ్యాలెట్ పేపర్ సక్రమంగా అమర్చాలని, అలాగే కంట్రోల్ యూనిట్, బాలెట్ యూనిట్‌లకు ట్యాగింగ్ చేసేటప్పుడు పోలింగ్ స్టేషన్ నంబర్లను జాగ్రత్తగా పరిశీలించి సీల్ వేయాలని అన్నారు. 30 సెక్టార్లుగా విభజించి అత్యంత భద్రత, వీడియో గ్రఫి మధ్య కమిషనింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ పత్రాల కూర్పు సక్రమంగా చేపట్టి, బ్యాలెట్ స్క్రీన్ ని అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ లో అవసరమగు సంఖ్య వరకు అభ్యర్థుల గుర్తులు తదుపరి నోటా తో సహా అప్ లోడ్ చేయాలన్నారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గానికి 42 మంది అభ్యర్థులు పొటి చేస్తున్నారని, వివిప్యాట్ లో సీరియల్ నెంబర్, అభ్యర్థి పేరు, సింబల్ లోడింగ్ యూనిట్ తో లోడ్ చేయాలన్నారు. అనంతరం భూపాలపల్లిలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోస్టల్ బాలేట్ వినియోగానికి వచ్చే ఓటరు సౌకార్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు ధ్రువీకరణ చేసేందుకు గెజిటెడ్ అధికారులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు పోస్టల్ బాలెట్ వినియోగానికి అవకాశం ఉందని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలిస్తేనే అన్ని వర్గాలకు న్యాయం



టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి:** వర్తక, వాణిజ్య కేంద్రంగా సిద్దిపేట ఖ్యాతీగాంచిందని.. బిజెపి గెలిపిస్తేనే వ్యాపారులపై ఐటి దారులు జరుగుతాయని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంగ్ జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా సిద్దిపేటలో భారీ రోడ్ షో నిర్వహించారు. గాంధీ చౌక్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ స్వాతంత్యం కంటే ముందున్న పార్టీ బిజెపి, స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పోరాటం చేసిందన్నారు. బిజెపి 40 ఏండ్లకుముందు పుట్టిందన్నారు. స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీని హత్య చేసిన గాడ్సెను బిజెపి ఎంపిలు పార్లమెంట్ సాక్షిగాప్రశంసిస్తున్నారన్నారు. సిద్దిపేట వైశ్యులు బిజెపికి ఓటు వేయాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతుందని, పొరపాటును బిజెపికి ఓటేస్తే వైశ్యులు కనీసం వ్యాపారాన్ని సైతం చేసుకోనివ్వరన్నారు. బిజెపి శ్రీరాముడు పేరిట రాజకీయం చేస్తుందన్నారు. తాము ఏన్నో ఏళ్ల నుండి శ్రీరామన్ని కొలుస్తామని, శ్రీరామ నవని పర్వదినం ఘనంగా జరుపుకుంటామన్నారు. కాంగ్రెస్ నాయకులు దేశం కోసం ప్రాణాలర్పించారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణత్యాగం చేశారన్నారు. బడుగు,బలహీన వర్గాల అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కోరారు. కొంతమంది పోలీసు అధికారులు కొందరికి తొత్తులుగా పనిచేస్తున్నారన్నారు. అంతకు ముందు పట్టణ ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్చి పూజల హరికృష్ణ, నాయకులు తాడూరి శ్రీనివాస్,గంప మహేందర్‌రావు, సతీష్, మీసం నాగరాజు,జ అత్తు ఇమామ్,ముద్దం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక యుగంలోనూ మట్టి పాత్రలకు తగ్గని ప్రాధాన్యత



**ప్రజాపక్షం/మహాముత్తారం:** నేటి ఆధునిక ప్లాస్టిక్ యుగంలోనూ వన్నె తగ్గని మట్టి కుండలు, మట్టి పాత్రలు, మట్టి దీపాలు, మట్టితో చేసిన వస్తువులు మన సమాజంలో వాడకం తప్పనిసరి, ఇక వాటి స్థానం కోల్పోలేదు. కానీ మట్టి కుండలు మట్టి పాత్రలు తయారు చేసే కార్మికుల జీవన చిత్రం బతుకులు మాత్రం మారలేదు. వారు నేటికీ పొట్ట చేతిలో పట్టుకుని పూట గడవక మట్టి చేతులతో ఆసరా అందించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. పండుగల పండుగల్లో మట్టి కుండ పాత్ర ఆ యోగం ఏ ఇంట్లో చూసినా బంగారు పోయి ఉందని ఏ ఇంట చూసినా మట్టి పొయ్యి అనే సామెత ప్రస్తా రోజుల్లో కనుమరుగై స్థాయికి దిగజారిన మట్టి కుండ ప్రాధాన్యత మాత్రం తగ్గలేదు. పెండ్లి వేడుకల్లో, బోనాల పండుగలో, ఆడ పడుచుల దగ్గర నుండి అమ్మవారికి నైవేద్యం సమర్పించే వరకు సైతం మట్టి కుండ వాడకం తప్పనిసరి నెత్తిగా బోనాల నుండి కడసారి మనిషి చితికి నిప్పంటించేవరకు మట్టి పాత్ర గురించి చెప్పనక్కరలేదు. కుండలు తయారు చేసే కుమ్మరి కార్మికులు మొదలు నల్ల మట్టిని సేకరించి, మట్టిని కలియబెట్టి గానుగ మాదిరిగా తొక్కి బురద బురదగా తయారుచేస్తారు. ఆ మెత్తని మట్టిని కుమ్మరి చక్రంతో మట్టి పాత్రను రకరకాల అల్లుడి సైజుల్లో తయారు చేస్తారు. మట్టి కుండలు పాత్రలు తయారుచేసి తరువాత వాటిని ఆరబెట్టి ఆపై బట్టిలో నిప్పు పెట్టి కుండలను కాల్చిన తర్వాత ఎరుపు రంగు రావడంతో పాటు మట్టికుండకు కొత్త కళ వస్తుంది. కాల్చిన కుండలను వివిధ రకాల మట్టి పాత్రలను మార్కెట్లోకి తెచ్చి అమ్ముకుంటూ కుమ్మరిల్లు తమ జీవనం కొనసాగిస్తున్నారు. వారికి ఖర్చులు ఫోను వచ్చే లాభం అంతంత మాత్రంగానే ఉండడంతో ఆ సొమ్ముతోనే ఆరా త్వరగా జీవిస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు. ప్రస్తుతం ఈ రోజుల్లో గ్రామాల్లోని కుమ్మరిల్లు చాలా వరకు కూడా తయారు చేయడం వాటిని అమ్మడం మానేసి కూలి పనికి వెళ్తూ కాలం కాలం వెళ్లదీస్తున్నారు. రానున్న రోజుల్లో మట్టి పాత్రలు కనుమరుగు కాకుండా ఉండాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ కుమ్మరిలకు తగిన ప్రోత్సాహం అందించి తమను ఆదుకోవాలని కుమ్మరిల్లు వేడుకుంటున్నారు.

## మండలంలో ఖాళీ అవుతున్న కారు



**ప్రజాపక్షం/టేకుమట్ల :** రాష్ట్రంలో అధికారం కోల్పవడంతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఒటమి చెందటంతో మండలంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతుండటంతో మండలంలో కారు ఖాళీ అవుతుంది.పార్టీ ముఖ్య నాయకులు ఇతర పార్టీలోకి చేరుతుండటంతో కింది స్థాయి క్యాడర్ అయోమయానికి గురవుతున్నట్లు తెలుస్తోంది.మండలంలోని పార్టీని నడిపించే సరైన నాయకులు లేకపోవడంతో పార్టీ మద్దతుతో గెలిచిన ప్రజాప్రతినిధులు సైతం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడంతో కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాటడుతున్నట్లు తెలుస్తోంది. ఇటివల జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సినియార్ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

## రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు



**ప్రజాపక్షం/పాపన్నపేట:** రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి రోడ్డుపైకి రావడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆరేపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని యూసుఫ్‌పేట నుండి ఆరేపల్లికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి కొమ్మలు రోడ్డు వైపు రావడంతో పాటు విధి దీపాలు లేకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాత్రి వేళలో మహిళలు నడిచి వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. గతంలో పిచ్చి మొక్కలను గ్రామస్తులే తొలగించామన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో సుబ్రహ్మణ్యం కు వివరణ కోరగా చిన్న గ్రామ పంచాయతీలలో కొత్త వరకు నిధులు కొరత ఉండటం వల్ల పంచాయతీ కార్యదర్శులు కొన్ని పనులు చేయలేకపోతున్నారన్నారు. ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే పిచ్చి మొక్కలను తొలగిస్తామన్నారు.

## రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబులు అన్నారు. ఎంపి అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు కోసం ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాలనుసారం కొత్తూరు, రంగాపురం, రాగంపేట గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ 10 సంవత్సరాల కాలంలో దేశాన్ని తన అనునాయులకు దోచిపెడుతున్న మోడీని గద్దెదించి, పేదల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో దొంతి మాధవరెడ్డిని గెలిపించినట్లే ఇప్పుడు పోరిక బలరాంనాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాద్ రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ నర్సింహా, కుమార్, రమేష్, నాయకులు పల్నాటి శ్రీనివాస్, కావేటి రమేష్, విద్యాసాగర్, శ్రీను, రాములు, రవి, రాజ్‌కుమార్, ఉపేందర్, పూజల రవి,బిక్షపతి, గుగులోత్ వెంకటేష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 34 సంవత్సరాల తరువాత ఆదివారం ఒక చోట కలుసుకున్నారు.ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.తాము చదువుకున్న 1989 90 లో పదవ తరగతి పూర్తిచేసుకుని మూడు దశాబ్దాల తరువాత మొదటి సారి కలుసుకున్న వారి ఆనందానికి అవధుల్లేవు.ఆప్యాయ పలకరింపులతో సరదాగా గడిపారు.నేడు బాధ్యతాయుతమైన పౌరులుగా ఆనాటి గురువులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులు పూర్వ విద్యార్థుల సమ్మోళనంతో సామాజిక ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని అన్నారు,కుటుంబ,సామాజిక సంబందాలు స్నేహ బందాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు.ఈ కలయిక నేటి తరానికి ఆదర్శంగా ప్రేరణగా స్ఫూర్తి నివ్వాలని అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు మాట్లాడుతూ గతం ఎప్పుడూ మధుర జ్ఞాపకమని ఇన్నాళ్లకు ఓకే వెదికపై కలుసుకోవడం ఆనందాన్నిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు తన్నీరు అంకమ్మ, విశ్రాంత విద్యాధికారి హమీద్, రెందల అంకన్న,ఆర్గనైజర్లు చిగురు వేణు, రఫి,పెండ్యాల మనోహర్, అజ్మీరా పూల్ సింగ్, రవీంద్రనాథ్, కారెంగుల శ్రీనివాస్, నర్సేన కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని కేంద్రంలో గద్దె దించాలి



**ప్రజాపక్షం/జఫర్గడ్:** ఓటు అనే వజ్రాయుధంతో బీజేపిని కేంద్రంలో గద్దె దించి, బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య విజయాన్ని ఆకాంక్షిస్తూ మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గుండెబోయిన రాజు అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేయబడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద బీజేపిని, బీఆర్ఎస్‌లను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. దేశంలో బీజేపి మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండియా కూటమి అభ్యర్థిని ఎన్నుకుందామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, మాజీ మార్కెట్ చైర్మన బిక్షపతి, అన్నం బ్రహ్మారెడ్డిలు మాట్లాడుతూ ఈనెల 9న జరిగే కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌కు ఇండియా కూటమి మిత్రపక్షాలు, సీపీఎం పార్టీ నాయకులు, కార్యకర్తలందరు అధిక సంఖ్యలో హాజరై మీటింగ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎండీ షబానా, వడ్లకొండ సుధాకర్, గుండెబోయిన రాజు, నక్క యాకయ్య, నల్లతీగల శ్రీనివాస్, శంషుద్దీన్, సిద్దం సోమయ్య, కాంగ్రెస్ నాయకులు ఎండీ హబీబ్ ఖాన్, గ్రామశాఖ అధ్యక్షుడు సముద్రాల సత్తయ్య, మంచాల అనిల్, తాటికాయల రాజేందర్, కుక్కల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్ గుండేటి ఉదారత



**ప్రజాపక్షం/కమలాపూర్:** ముల్కనూర్ లైబ్రరీకి స్టడీ చైర్స్, ప్యాడ్స్ కంపెనీ కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన గుండేటి వెంకటేశ్వర్లు దీపిక దంపతులు ముల్కనూర్ లోని లైబ్రరీకి స్టడీ మెటీరియల్, సిబ్బందికి చీరలను పంపిణీ చేశారు. తండ్రి కొమురయ్య జ్ఞాపకార్థం 10వేల రూపాయల విలువ చేసే 6 స్టడీ చైర్స్‌తో పాటు ప్యాడ్స్, సిబ్బందికి చీరలను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ప్రైవేట్ టీచర్ వెంకటేశ్వర్లు చేసిన ఈ మంచి పనిని పలువురు ఉపాధ్యాయులు, స్నేహితులు అభినందిస్తున్నారు. తోటి వారికి సాయం చేయాలన్నా ఆలోచన సమాజంలోని ప్రతి పౌరుడికి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, లక్ష్మయ్య, వీరేశం, ప్రమోద్ రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, లైబ్రరీ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## లక్ష్మీ భాయ్‌కి నివాళులర్పించిన మొయినోద్దీన్



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** నేషనల్ హ్యూమన్ రైట్స్ చైల్డ్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంటు ఆర్గనైజేషన్ ఛైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో హన్మకొండ టీచర్స్ కాలనీలో మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తల్లి లక్ష్మీ బాయి అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. లక్ష్మీ బాయి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొయినోద్దీన్ వెంట జాతీయ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణుగౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లాల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గణిపాక కుమార్, గోవర్ధన్, సభ్యులు జంగా రఘువీర్, ఖాదర్‌పాషా, మల్యాల నరేందర్ పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు



**ప్రజాపక్షం/జఫర్గడ్:** గ్రామంలో విద్యుత్ అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ఓబులాపూర్ లైన్మెన్ అన్వర్ పాషా అన్నారు. ఆదివారం మండలంలోని 33/11కేవీ ఓబులాపూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని ముగ్దుమ్ తండా గ్రామంలో విద్యుత నియంత్రికల భద్రత కోసం, దుకాణ సముదాయ, గృహోపకరాలకు వేసవి వల్ల ఎర్థింగ్ సమస్య రాకుండా ఉండడానికి గ్రామ పంచాయితి సిబ్బంది సహకారంతో వాటర్ ట్యాంకర్ ద్వారా విద్యుత్ నియంత్రికల ఎర్త్ కుండీల్లో నీళ్లు పట్టడం జరిగిందని తెలిపారు. ఇలా చేయడం వల్ల సమస్య ఉండని ఓవర్ లోడ్ సమస్య తగ్గుతుందని తెలిపారు.

## ఘనంగా రాష్ట్ర అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/టేకుమట్ల :** కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలను టేడుకలను మండలంలోని వెలిశాల గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,రాష్ట్ర నాయకులు కటంగూరి రాంనర్సింహరెడ్డి,మండల నాయకులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాజర్ల అశోక్ గౌడ్ మాట్లాడుతూ పుట్టిన ఊరిలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాల సంతోషకరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్‌గౌడ్,జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి,కత్తి సంపత్ గౌడ్,తిప్పిరెడ్డి కృష్ణరెడ్డి,ఖంరోద్ధిన్,బండి రవి,ఓరం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/కొల్చారం:** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొల్చారం మండలంలోని కొంగోడు, నైన్ జలాల్పూర్, పోతిరెడ్డిపల్లి, అంసానిపల్లి, వాసురాం తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులూరి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఉదయం నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు డి.శేఖర్, మధుసూదన్ రెడ్డి, ఏ.శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ తాజా మాజీ సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు గజ్వేల్ మాజీ ఎంఎల్ఎ తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం మండలంలోని మాందాపూర్ తాజా మాజీ సర్పంచ్ లింగాల భిక్షపతి, వార్డు సభ్యులుతో పాటు 30 మంది కార్యకర్తలు గ్రామ కమిటీ అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి నర్సారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అలాగే బస్వాపూర్, చాట్లపల్లి, వట్టిపల్లి, మునిగడప గ్రామాల నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ హన్మంతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మచ్చేందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వట్టిపల్లి మాజీ సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, మునిగడప, చాట్లపల్లి, మునిగడప గ్రామ కమిటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** వారంతా చిన్ననాటి స్నేహితులు, ఇరవై ఐదు సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం.. చిన్నప్పటి జ్ఞాపకాలు నేమరు వేసుకొంటూ.. ఒకరినొకరు ఆప్యాతగా పలుకరించుకోవడం ..మల్లి పదవ తరగతి గదిలో పాఠలు చదువుకున్న అనుభూతిని పొందారు. ఎవరి వృత్తుల్లో వారు నిమగ్నమైనప్పటికి తామంతా ఒకసారి కలుసుకోవాలన్న తపన వారిని కలిసేలా చేసింది. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మునిగడప ఉన్నత పాఠశాలలో 199899 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన గెటు గేదర్ కార్యక్రమం ద్వారా కలుసుకోని తమకు విద్యా బుద్దులు నేర్పిన అధ్యాపకులు

### నాడు ముస్లిం మహిళలకు

# అన్యాయం చేసిన రాజీవ్‌గాంధీ

**ప్రజాపక్షం/నెక్కొండః** 05 మే 1986లో సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ విభేదిస్తూ ఆనాటి కేంద్రంలో ఉన్న రాజీవ్‌గాంధీ ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చిందని దీనితో ముస్లిం మహిళల జీవితాలు అగమ్య గోచరంగా అయ్యాయని వరంగల్ జిల్లా నెక్కొండ మండల బిజెపి అధ్యక్షుడు సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మానుకోట బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపు కోసం మండలంలోని పెద్ద కొరుపోలు అలంకాని పేట గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 5, 1986లో సుప్రీంకోర్టులో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టులో తన భర్త నుండి మనోవర్తి చెల్లించాలంటూ 65 సంవత్సరాల ముస్లిం మహిళా షాభానో వేసిన కేసుకు సుప్రీంకోర్టు తీర్పు ఆమెకు అనుకూలంగా మే 5 1986న తీర్పు ఇచ్చింది. కొందరు వ్యక్తులు ఆనాటి కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీలు ప్రత్యేక చట్టాన్ని పార్లమెంట్‌లో



ఆమోదించి మనోవర్తింపు ముస్లింలకు వర్తించకూడదంటూ ఒక వివాదాస్పదమైన చట్టాన్ని తెచ్చారని ఆనాటి నుండి నేటి వరకు ముస్లిం మహిళలు ఎలాంటి మనోవర్తి పొందకుండా ఎన్నో కుటుంబాలు ఈ రోజు చిన్నాభిన్నమయ్యాయని, అలాంటి కాంగ్రెస్ పార్టీ ముస్లిం మహిళలను ఓట్లు అడిగే హక్కే కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం శ్రీనివాస్, అంబాల రాంగోపాల్, పులి ప్రసాద్, దామరచర్ల రామారావు, శ్రీరంగం సాగర్, సందీప్, శ్రీరంగం సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారానికి ఎంపికైన అప్పినపల్లి భాస్కరాచారి

**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు 2024ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన జాతీయ పురస్కారాలకు గాను ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని తెలుగు వెలుగు జ్ఞాన బుద్ధ పూర్ణ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర



కన్వీనర్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భాస్కరాచారి వివిధ హోదాల్లో సామాజిక, సాంఘీక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు తెలుగు వెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతున్న సందర్భంగా ఆయనను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 19న ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలులో జరిగే కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా భాస్కరచారికి పురస్కారం ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

## చల్లకు మాతృవియోగం

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నేత, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు చల్ల చెన్నకేశవరెడ్డి మాతృమూర్తి చల్ల పూలమ్మ(96) ఆదివారం ఉదయం మృతి చెందారు. రాత్రి పడుకునే వరకు కూడా ఆమె తన పనులు తానే స్వతహాగా చేసిందని, ఎండ,



వడగాలలు తీవ్రతతోనే మృతి చెంది ఉంటుందని చెన్నకేశవరెడ్డి, కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చంద్రబాబునాయుడికి సుపరిచితుడగా జిల్లాలోని ప్రస్తుత మాజీ మంత్రులు, ఎంఎల్‌ఏలకు స్నేహితుడిగా ఉంటు ఉండే చెన్నకేశవరెడ్డి మాతృమూర్తి పార్థివ దేహాన్ని బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు చెన్నకేశవరెడ్డి మాతృమూర్తి పూలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, అశోక్, పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

### తప్పుదోవ పట్టిస్తున్న మోడీ గ్యారంటీలు

# ప్రజలను మభ్యపెడుతున్న సిఎం

**ప్రజాపక్షం/గజ్వేల్:** రాష్ట్రానికి నయా పైసా ఇవ్వని ప్రధాని నరేంద్ర మోడీ గ్యారెంటీల పేరిట రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తుండగా, ఎన్నికల హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయకుండా చేతులెత్తేసినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మజీద్ పల్లిలో టిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మద్దతుగా ప్రచారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగా, ప్రస్తుతం అప్పటి పథకాల అమలులో నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాకుండా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా, ప్రజలను మరోసారి తప్పుదోవ పట్టిస్తున్నట్లు విమర్శించారు. ఈ ప్రాంతంపై అవగాహన కలిగిన మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉండగా, అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఆయనకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. పట్టణాలు, మండల కేంద్రాల్లో ఫంక్షన్ హాల్ల నిర్మాణం చేపట్టి ఉచితంగా ఇవ్వడం, పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ల ఏర్పాటు, కుటుంబానికి రూ 10 లక్షల ఆరోగ్య భీమా తదితర



సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాలు నిలిపి వేయగా, కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం పథకం ఏమైందని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. అంతేగాకుండా పెన్షన్ల పెంపు, నిరుద్యోగ భృతి, రూ.2 లక్షల రుణమాఫీ తదితర హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. తాగునీరు, సాగునీరు, విద్యుత్ కష్టాలు పునరావృతం కాగా, ప్రజలు చేసిన తప్పిదానికి కరువు, కష్టకాలం ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో నైనా కెసిఆర్ కు అండగా నిలిచి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించుకుందామని వివరించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** 40వ డివిజన్‌లో ఎంపి ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. ఆ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడిమెళ్ల రాజు, నర్మెట్ట కుమారస్వామి, వనం మధు, ఆవునూరి రాంమూర్తి, ఆవునూరి ఆనందం, ఆవునూరి రామ్, ఎండి అజ్మీర్‌లు కొండా దంపతుల సమక్షంలో, మాజీ కోఆప్షన్ సభ్యురాలు బత్తిని వసుంధర, అఖిల్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్సి కొండా మురళీధర్‌రావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బెజ్జం కృష్ణ, బత్తిని శ్యామ్, నవీన్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## లిరిక్ రైటర్ డాక్టర్ వెన్నెల శ్రీనాథ్‌ను కలిసిన కళావెలుగు ఛానల్ నిర్మాత

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ప్రముఖ లిరిక్ రైటర్, విప్లవ గీతాల, ఓ నిర్మల బతుకమ్మ పాటల రచయిత వెన్నెల శ్రీనాథ్‌ను కళా వెలుగు ఛానల్ నిర్మాత కోరే అరవింద్ ములుగులో మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ మరుగున పడుతున్న జానపద కళాకారులను, గాయకులను తన ఛానల్ ద్వారా ప్రపంచానికి పరిచయం చేస్తున్న కార్యక్రమం మహోన్నమైనదని కొనియాడారు.



భవిష్యత్తులో మంచి గీతాలతో మున్ముందుకు సాగాలని అన్నారు. ఈ ప్రస్థానంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.

## లక్ష్మీభాయ్‌కు నివాళులు అర్పించిన ములుగు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ పోరిక లక్ష్మి బాయి హన్మకొండలోని అరవింద్ హాస్పటల్‌లో చికిత్స పొందురు మరణించింది. ఆమె పార్థివ దేహాన్ని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎండి ఆహ్మద్ పాషా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు పట్టణాధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, జిల్లా కార్యదర్శి యాసం రవికుమార్, ములుగు మాజీ సర్పంచ్ బండారి హరినాథం, ఎస్‌సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/నెక్కొండః** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన సంఘటన వరంగల్ రోడ్డులోని అశ్విని బిర్యాని సెంటర్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నారావుపేట గ్రామానికి చెందిన అశ్విని బిర్యాని సెంటర్‌లో దాసరి కుమారస్వామి పనిచేస్తున్నాడని ఆదివారం ఉదయం బిర్యాని సెంటర్ గేట్ ప్రక్కన గాయాలతో రక్తస్రావమై మరణించాడని, మృతుడి ఒంటిపై, తలకు గాయాలు అయ్యాయని, కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/దుబ్బాక: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని దుబ్బాక తహసీల్దార్ వెంకటరెడ్డి పేర్కొన్నారుఈ ఓటు హక్కు ప్రాధాన్యత అంశంపై దుబ్బాకలో ఆదివారం 5కే రన్ కార్యక్రమం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ సూచనల మేరకు దుబ్బాకలో 5కే రన్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు, లెక్చరర్లు. మండల విద్యాధికారి ప్రభుదాస్, పోలీస్ అధికారులు , అంగన్‌వాడీలు, రెవెన్యూ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. దుబ్బాకలోని ప్రధాన వీధుల గుండా 5కే రన్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీ శ్రీనివాస్, ఎస్సై గంగరాజు, మున్సిపాలిటీ కమిషనర్ రమేశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేయండి



ప్రజాపక్షం/కొహెడః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఓట్లు అడిగే ముందు సంక్షేమ పథకాలను అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కొహెడ ఎంపీటీసీ ఖమ్మం వేంకటేశం స్వరూప పత్రిక సమావేశంలో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలు అంటూ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన విధంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సైతం గ్యారెంటీల పేరుతో మరో మోసానికి సిద్ధంగా ఉన్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, రమేష్ శ్రీనివాస్, బండ జగన్, సత్యనారయణరెడ్డి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/శివంపేట: మండల పరిధిలోని కొంతనన్ పల్లి గ్రామనికి చెందిన జంగం లక్ష్మయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న శివంపేట్ మండల జడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా 5,000 రూపాయలు మరియు నిత్య అవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగేశ్వరావు ఎంపిటిసి ఇంద్రర శ్రీనివాస్ జగజీవన్ రెడ్డి ఉప సర్పంచ్ సంధ్య శివకుమార్ మాజీ సర్పంచ్ దేవలింగం గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్ కుమార్ మండల ఉపాధ్యక్షులు భూమలింగం (మురళి ) నర్సాపూర్ తాలూక సోషల్ మీడియా కన్వీనర్ సంతోష్ కుమార మహేష్ నాగరాజ్ శ్యాంబాబు శ్రీశైలం యాదయ్య బాలరాజ్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్, బిజెపి మోసపూరిత మాటలు నమ్మొద్దు

ప్రజాపక్షం/దుబ్బాక: మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ , బీజేపీలను ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా చిత్తుగా ఓడించాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేటభూంపల్లి, దుబ్బాక పట్టణంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డితో కలిసిమాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్3న 2లక్షల రుణమాఫీ, 6గ్యారంటీలతో రైతు భరోసా, నిరుదోగ్య, 4వేల పింఛన్, తులం బంగారం ఇస్తామని మోసం చేశారని వివరించారు. కొత్త పథకాలు పక్కన పెడితే ఉన్న పథకాలు మూలన పడ్డాయన్నారు. రుణమాఫీ, కౌలు రైతులు కూలీలకు మోసం చేశారని వివరించారు. ఆయనకి ఘన విజయం అందించాలని కోరారు.

**మీ సేవ కోసమే రాజకీయాల్లోకి: ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి**

ఎంపీ ఎన్నికల్లో ఓటేసే ముంది అభ్యర్థుల గుణగుణాలను చూసి, ఆలోచించి ఓట్లేయ్యాలని ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టర్‌గా పని చేసిన సమయంలో ఎంతో మంది నిరుపేద విద్యార్థులు ఫీజు కోసం వస్తే సహాయం చేశానన్నారు. కలెక్టరగా మీ సహకారంతో ఖ్యాతి తెచ్చామని, కేసీఆర్, హరీశ్‌రావుల ఆశీర్వాదంతో ఎంపీగా పోటీ చేస్తున్నానన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి పేదలకు ఉచితంగా అందిస్తామన్నారు. 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటెయాలన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గల్లీలో చిత్తుగా ఓడిపోయినోడు..ఢిల్లీకి ఎలా పనికొస్తాడని ప్రశ్నించారు. మనం నిర్మించుకున్న మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుండి నీళ్ల విడుదల చేసుకోవడానికి ధర్నాలు చేయాల్సివచ్చిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మపర్సన్ వనిత, తెలంగాణ ఉద్యమకారుడు తిపిరెడ్డి మహేశ్ రెడ్డి, కౌన్సిలర్, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## ముదిరాజ్ బిడ్డ నీలం మధును గెలిపించాలి

ప్రజాపక్షం/కౌడిపల్లి: మండల పరిధిలో దేవులపల్లి గ్రామంలో మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ నీల మధుని గెలిపించాలని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వారికి గ్రామ కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. గ్రామంలో సుమారు 50 మంది బీఆర్ఎస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా మదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాతవారిని కొత్తవారిని కలుపుకుంటూ వెళ్లాలని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని మన ముదిరాజ్ బిడ్డ నీలం మధు పార్టీ గౌరవించి ఎంపీ టికెట్ ఇవ్వడం జరిగిందని, గ్రామంలో అన్ని కుల మతాలు ఏకమై నీలమదు ముదిరాజును ఓటు వేసి గెలిపించి పార్లమెంటుకు పంపియాలని రాహుల్ గాంధీకి



ప్రధాని చేయడమే లక్ష్యంగా బూత్ స్థాయిలో కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుముల నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సత్య గౌడ్, దేవలపల్లి నర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్, చంద్రం దుర్గ గౌడ్, కౌడిపల్లి మాజీ సర్పంచ్ శివాంజనేయులు, శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, పర్వతాలు హనుమాన్ల రాములు ప్రకాష్ కోడపాక రవి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

ప్రజాపక్షం/కొమురవెల్లి: సిపిఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కొమురవెల్లి మండలం పోసాన్పల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ మే 13న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ప్రజల కోసం పని చేసే పార్టీకి ఓట్లు వేస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని, డబ్బులు పంచి గెలిచినా నాయకులు ఏనాడు కూడా ప్రజల పక్షాన నిలబడరని అన్నారు.కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజల తరుపున పోరాడిన చరిత్ర ఉందా అని ప్రశ్నించారు.భువనగిరి నియోజకవర్గంలో ఉన్న అనేక సమస్యలపై పోరాడిన చరిత్ర సిపిఎం అభ్యర్థికి ఉందని అన్నారు.మతం పేరుతో ఒక్కరు,ఆగస్టు 15వరకు ఆగండి అప్పుడు అన్ని చేస్తామని ఇంకొక్కరు,గత 10 ఏండ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని మరొకరు వస్తున్నారని వీరికి ప్రజలు ఎందుకు ఓట్లు వేయాలో ముందు చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బక్కిలి బాలకృష్ణ, గ్రామ పార్టీ నాయకులు ప్రశాంత్, మల్లేశం, స్వామి, నరేందర్, కనకయ్య, పాల్గొన్నారు.

## కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతం

ప్రజాపక్షం/గణపురం: ప్రాచీన ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.జయరాం రెడ్డి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రామచంద్ర రావులు అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీ



యుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వారు కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ పరిసరాలను శిల్ప సంపదను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన ఆలయాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదని వందల ఏళ్ళు గడిచిన నేటికీ కళాఖండాలుగా మిగిలిపోయాయన్నారు. అద్భుత రాతి కట్టడాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అనంతరం అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. వారి వెంట గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి ఉన్నారు.

## దేశం కోసం, ధర్మం కోసం బిజెపిని గెలిపించండి

ప్రజాపక్షం/పాపన్నపేట: దేశ రక్షణ కోసం, ధర్మం కోసం బిజెపి పార్టీకి ఓటు వేసి మూడోసారి మోడీని ప్రధానమంత్రి చేయాలని, పార్టీ మండల అధ్యక్షుడు బీ కొండ రాములు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొడుపాక, చిత్రియాల్, గ్రామాలలో మండల బిజెపి నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. సాయంత్రం మల్లంపేటలో రోడ్ కార్నర్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఒక పార్టీ అధికారంలోకి రావాలంటే 272 సీట్లు కావాలి కానీ కాంగ్రెస్ పార్టీ గుర్తు మీద దేశవ్యాప్తంగా 230 మంది అభ్యర్థులు మాత్రమే పోటీ చేస్తున్నారని అలాంటప్పుడు, కాంగ్రెస్ పార్టీ అన్ని సీట్లు గెలుచుకున్న అధికారంలోకి రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలు ఎలా అమలు అవుతాయో ప్రజలే నిజాలను తెలుసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా బిజెపికి ఓటు వేయడానికి నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, నరేష్, సుంకరి కిష్టయ్య, దుర్గయ్య, భాగయ్య, పాల్గొన్నారు.



## హరీశ్‌రావు అక్రమాలపై సిఎం నివేదిక అందిస్తా...

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: మాజీ మంత్రి,సిద్దిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు జైలుకు వెళ్ళడం ఖాయమని,సుడా పరిధిలో జరిగిన అక్రమాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నివేదిక అందజేస్తానని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ నాయకులు చక్రధర్‌గౌడ్ అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణ కేంద్రంలోని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చక్రధర్‌గౌడ్ మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధి పేరిట మాజీ మంత్రి,ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. రంగనాయకసాగర్ వద్ద రామంచ గ్రామ పరిధిలో గల సర్వే నంబర్‌లలో 402,403,404.405,464 సుమారు 13 ఎకరాల భూమిని హరీశ్‌రావు కబ్జా చేశాడని తెలిపారు. హరీశ్‌రావుకు భూములు ఎవరు అమ్మినారని,ఇది ఇరిగేషన్‌కు సంబంధించిన భూమి అని అన్నారు. 2018లో ఉప్పెన విజయకు భూమి ఏవిధంగా



వచ్చినదని ప్రశ్నించారు. రైతులకు అన్యాయం చేశాడని, వారి కోసమే నా పోరాటమని అన్నారు. చక్రధర్ హరీశ్‌రావు భూకబ్జాలను వెలికి తీస్తున్నాడని కక్ష సాధించే ప్రయత్నం చేసే అవకాశం ఉందని అన్నారు. హరీశ్‌రావు అధ్యక్షతనే ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఆయన ఆరోపించారు. సిద్దిపేటలోని ప్రముఖ వ్యాపావేత్తల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేపించాడని అన్నారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు పాల్గోన్నారు.

## తెలంగాణ యూత్ కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్‌గా రమేష్

ప్రజాపక్షం/కౌడిపల్లి : తెలంగాణ యూత్ కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్ గా కౌడిపల్లి



మండల్ కొట్టాల గ్రామవాసి కొండాపురం రమేష్ నియామకం. ఈ సందర్భంగా కొండాపురం రమేష్ మాట్లాడుతూ, నా నియమకాన్ని సహకరించిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి రియాజ్ అలీ అలాగే ఆంజనేయులు గౌడ్, ఆవుల రాజిరెడ్డి, శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, సోమన్న గారి రవీందర్ రెడ్డి, సుహాసిని రెడ్డి, శేష సాయి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ యొక్క నమ్మకాన్ని వమ్ము చేయనన మండలంలో యూత్ కాంగ్రెస్ బలవతోపేదమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని, మండలంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త మధు గెలుపు కొరకు రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.

# క్యాడర్ కలసి వస్తేనే బండికి అవకాశం

**ప్రజాపక్షం/కమలాపూర్‌:** బిజెపి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కోసం కృషి చేస్తుంటే ఆ పార్టీ నాయకులు మండలంలో తూతూ మంత్రంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బిజెపి పాత వర్గం ఎంతో కొంత మేరకు పనిచేస్తుంటే ఈటల రాజేందర్ వర్గమంతా ఎక్కడ పనిచేస్తున్నారని చర్చ గ్రామాల్లో జరుగుతుంది. బిజెపి క్యాడర్ లీడర్లంతా ఒకే తాటిపై పనిచేస్తే బండి గెలుపు సునాయాసంగా ఉండేది. కానీ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్లతో మమేకమై బండిని గెలిపించాలని విజ్ఞప్తి చేసేవారు కొంతమంది, అయితే ప్రతిపక్ష పార్టీలకు కొమ్ముకాస్తూ బండి ఓట్లను చీల్చేందుకు ఇతర పార్టీ నాయకులతో కుమ్మక్కైతున్నారు. మరి కొంతమంది ఈ విషయం బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్ళేందుకు ఆ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. మండలంలో స్థానిక బిజెపి నాయకులకు బండి సూచనలు, సలహాలు ఏ మేరకు అందుతున్నాయో తెలియడం లేదని పలువురు నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ గెలవాలంటే ఓట్లు గండి పడే విధానాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈటల రాజేందర్ వర్గమంతా బండి సంజయ్ కి సపోర్ట్ చేస్తే నియోజకవర్గంలో బండి ఆశించిన దానికంటే ఎక్కువ ఓట్లు పడే అవకాశం ఉంది. కానీ ఈటల వర్గం అంతా ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారో ఆ పార్టీ నాయకులకే తెలుసు. ఇదే అదునుగా చూసుకోని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటర్లను చైతన్య పరుస్తూ రెండు పార్టీల అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతో గ్రామాలలో ఆ రెండు పార్టీలకు అత్యధిక ఓట్లు పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ లోని అన్ని నియోజకవర్గాల్లో ఆ మూడు పార్టీల అభ్యర్థులకు ఎన్ని ఓట్లు వచ్చినప్పటికి చివరగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఓటర్లు ఇచ్చే తీర్పుతోనే గెలుపు ఎవరిది అనేది సునాయాసంగా అంచన వేయవచ్చని ప్రతి గ్రామంలో నీ ముఖ్య నాయకులు అంచనాలు వేసుకుంటున్నారు. ఈ విషయం పై ఏది ఏమైనా ఆ మూడు పార్టీల అభ్యర్థులు హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తెలుస్తోంది. ఎట్లాగూ గెలుస్తాంలే అనుకుంటే గతంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఏ విధంగా దెబ్బ తిన్నారో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొంతమంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.



## ఉరుములు మెరుపులతో వర్ష బీభత్సం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలతో రాళ్ళ వర్షం బీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రం కురిసిన గాలివానకు ములుకనూరు కొత్తకొండ రహదారిపై పలుచోట్ల భారీ చెట్లు విరిగిపడ్డాయి. మండలంలోని ముత్తారం, హవల్‌దార్‌పల్లి, గొల్లపల్లి, ముస్తాఫాపూర్, కొత్తకొండ తదితర గ్రామాల్లో రాళ్ల వర్షానికి ఇండ్లు, మామిడి రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. గొల్లపల్లి, ముత్తారం గ్రామాల్లో నివాస గృహాల పైకప్పులు ధ్వంసం కాగా మామిడి కాయలు నెలరాలాయి. కాగా కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, నాయకులు చంద్రశేఖరు గుప్తా, గజ్జెల రమేష్, నేతుల మోహన్ నష్టపోయిన రైతుల పంటలు, ప్రజల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకుని మంత్రి ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

## ఈదురుగాలులతో వర్షం పిడుగుపాటుతో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామలో ఆదివారం ఈదురుగాలులతో మోస్తారు వర్షం కురిసింది. దేవరుప్పుల మండలంలోని కోడూరులో పిడుగుపాటుకు యువరైతు మృతిచెందాడు. స్టేషన్‌ఘనపూర్, రఘునాథపల్లి, చిల్పూరు, నర్మెట, దేవరుప్పుల, జనగామ ప్రాంతాలలో ఆదివారం మధ్యాహ్నం నుండి వాతావరణం చల్లబడింది. అనంతరం 3:30 గంటల సమయంలో ఈదురుగాలులతో పాటు వర్షం కురిసింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ఉండడంతో తడిసి ముద్దయ్యాయి. కొన్ని చోట్ల రైతులు పరదలు కప్పినప్పటికీ కొట్టుకుపోయాయి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరో ఐదు రోజుల పాటు వర్షాలు ఉన్నాయన్న సమాచారంతో వరిధాన్యం రైతులు జంకుతున్నారు.

## జిల్లా ఫిషర్ మెన్ ఛైర్మన్‌గా ప్రణయ్‌దీప్



**ప్రజాపక్షం/హనుమకొండ:** హనుమకొండ మండలం గోపాల్‌పూర్‌కు చెందిన దారబోయిన ప్రణయ్ దీప్‌ను జిల్లా ఫిషర్‌మెన్ (మత్స్య శాఖ) చైర్మన్‌గా నియమిస్తూ తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ ఉత్తర్వులు జారి చేసారు. ఈ సందర్భంగా దారబోయిన ప్రణయ్ దీప్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నియామకానికి సహకరించిన మంత్రులు కొండ సురేఖ, సీతక్క, వర్ధన్నపేట ఎంఎల్ఏ కెఆర్ నాగరాజు, స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి, పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాష్ రెడ్డి, ఐదవ డివిజన్ కార్పోరేటర్ పోతుల శ్రీమాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కడియం కావ్యను కలిసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ, డబ్ల్యూఈఓ ఛైర్మన్, సభ్యులు



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను ఎన్‌హెచ్‌ఆర్‌సీ, డబ్ల్యూఈఓ ఛైర్మన్, సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మహ్మద్ మొయినోద్దీన్ మాట్లాడుతూ.. వరంగల్ పార్లమెంటు స్థానానికి గత 36 ఏళ్లుగా ఏ పార్టీ మహిళకు ప్రాధాన్యత ఇవ్వలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ తరపున బరిలోకి దిగిన కడియం కావ్య గెలుపొంది మహిళా హక్కుల కోసం పార్లమెంటులో గొంత్ల తెలిపారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ, డబ్ల్యూఈఓ ఏర్పాటు అయిందే మహిళా శిశు హక్కుల కోసమని తెలియచేశారు. అనంతరం ఎన్‌హెచ్‌ఆర్‌సీ, డబ్ల్యూఈఓ వరంగల్, హన్మకొండ జిల్లాల ఇన్‌ఛార్జి గనిపాక కుమార్ మాట్లాడుతూ.. చట్ట సభల్లో మహిళలకు శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, జనరల్ సెక్రటరీ కాసగాని వేణుగౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, మహిళా అధ్యక్షురాలు దేవిక, సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యం



**ప్రజాపక్షం/మహా ముత్తారం:** రాష్ట్రంలోనైనా కేంద్రంలోనైనా అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మహా ముత్తారం జడ్పిటిసి లింగమల్ల శారద దుర్గయ్య అన్నారు. ఆదివారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పోలారం గ్రామంలో ప్రతి ఇంటింటికి పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను మే 13న చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో వారు తెలిపారు. అందరికీ తెలిసే విధంగా ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాల్ పోస్టర్ అతికించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలలో అమలు చేసిన ఐదు గ్యారంటీలు వారు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 500 గ్యాస్ సిలిండర్. 10 లక్షల ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అమలు చేయడం జరిగిందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత త్వరలోనే అమలు చేయబోతున్న పథకాలు రెండు లక్షల రుణమాఫీ రైతులకు, మహాలక్ష్మి ప్రతి నెలకు 2500. ఐదు న్యాయాలు, రైతు న్యాయం, మహిళా న్యాయం, యువ న్యాయం, కార్మిక న్యాయం, సమ న్యాయం, త్వరలోనే అమలు చేయడం జరుగుతుందని చేతి గుర్తుకు ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధాని చేసి అనుకున్న పనులన్నీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే బాధ్యత తీసుకున్నారని ప్రచారంలో తెలుపుతున్నారు. ప్రచారంలో మండల నాయకులకు కార్యకర్తలకు తగు సూచనలు చేస్తూ ప్రచారాన్ని ప్రజల్లో విస్తృతంగా చేపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం మాజీ సర్పంచ్ వేల్పుల సరిత తిరుపతి, ఎంపీపీ రత్నం సుభద్ర సడవాలి. మహిళా మండల్ అధ్యక్షురాలు జాడి కీర్తి భాయ్. రాష్ట్ర నాయకులు వినుకొండ వెంకటరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ నజీర్ ఖాన్ తదితరలు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా కాళేశ్వరం ఎస్ఐ ఓటు హక్కు వినియోగం




**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీసు స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న భవానీ సేన్ ఆదివారం మంథని అసెంబ్లీ సెగ్మెంట్ నుండి పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## కార్మిక మతోన్మాద బిజెపిని ఓడించండి



**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపిని ఓడించాలని భువనగిరి సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించేందుకు కార్మికవర్గం సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పార్లమెంటు ఎన్నికలు కార్మిక వర్గం కర్తవ్యం అనే అంశంపై సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఈ ఎన్నికలు కార్మికులకు, ఉద్యోగులకు ఎంతో కీలకమైనవన్నారు. బీజేపి హయాంలో అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, హక్కులు అమలుకు నోచుకోలేదన్నారు. కాఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ, బుర్రి ప్రసాద్, రాపర్తి రాజు, సీఐటీయూ విజేందర్, యాకయ్య, చిట్యాల సోమన్న, అన్నెబోయిన రాజు, జిల్లా కమిటి సభ్యులు, సంఘాల బాధ్యులు పొదల నాగరాజు, జోగు ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ప్రచారం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి సమక్షంలో మండలంలోని కట్కూరు, పోచన్నపేట, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో ఆయా గ్రామశాఖల అధ్యక్షులు పుట్ట నర్సింహులు, ఆకిరెడ్డి శ్రీధర్, కుక్కల రాములు అధ్యతన భువనగిరి కాంగ్రెస్ పార్టి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకై డోర్ టు డోర్ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించి మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుదామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ స్టేట్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లనాగుల వెంకట చారి, పిట్టల శ్రీనివాస్, సిల్వర్ బిక్షపతి, మల్లయ్య, గుడుగుల సతీష్, కట్కూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొజ్జ అభిగౌడ్, ప్రెసిడెంట్ బుల్లి అజయ్‌కుమార్, జంగా లక్ష్మయ్య, గడిపి మధు, ముర్రోజు బుచ్చయ్య చారి, మంగళ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద రూ.2.94 నగదు పట్టివేత



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** తెలంగాణలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని సరిహద్దు అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ సిఐ రాజేశ్వర్ రావు,కాళేశ్వరం ఎస్ఐ భవానీ సేన్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కాళేశ్వరం పోలీసులు చేపట్టిన విస్తృత వాహన తనిఖీల్లో భాగంగా మహారాష్ట్రలోని సిరొంచా నుండి కాళేశ్వరం వైపు తీసుకు వెళుతున్న మహాదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి గ్రామానికి చెందిన అంజి అనే వ్యక్తి వద్ద రూ.2,94, 300 నగదు సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నిబంధనలు ప్రకారం నగదు తరలింపుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేక పోవడంతో ఆ వ్యక్తి నుండి నగదు సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## మండలంలో జోరుగా ఐపిఎల్ క్రికెట్ బెట్టింగులు

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలంలో పలు గ్రామ పంచాయితీ లు ముఖ్యంగా కమలాపురం మంగపేట తిమ్మంపేట మల్లూరు సాగర్ రాజుపేట గ్రామాలలో ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ లు జోరుగా సాగుతున్నాయి. సిటీ కల్చర్ గ్రామీణంలోకి ఎగబాకింది మహానగరం నుంచి ఏజెన్సీ పల్లెటూరి గ్రామాలకు తీసుకొచ్చి బెట్టింగ్ బంగారురాజులు లక్షలలో సంపాదించుకుంటున్నారు. అమాయక యువతీ యువకులను ఆకర్శించే రెట్టింపు రూపాయలు ఆశచూపి గ్రామ గ్రామానా వందలాది కుటుంబాలు రోడ్డున పడవేస్తున్నారు. ఈ బెట్టింగ్ బంగారురాజులను ఆటలను అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది అని వీరి ఆగడాలను అరికట్టే అధికారులు లేరా అని బాధిత కుటుంబాలు ప్రజాపక్షం తో గోడు వెళ్ళబోసు కుంటున్నారు.

## వివిధ పార్టీల నుంచి బిజెపిలో చేరిక



**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండల బీజేపీ మండల అధ్యక్షుడు పల్నాటి సతీష్ ఆధ్వర్యంలో మండలంలోని కమలాపురం,నర్సాయిగూడెం, శనిగకుంట గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నుండి 100 మంది బీజేపీలో పార్టీలో చేరారు. యళ్లబోయిన ఎల్లయ్య, గొనె సురేష్,మంకిడి నరేందర్, అనువుల కృష్ణ ఇర్ప సారయ్య, పెద్దల రాజేష్ ఎట్టి స్వామి వాసం నరేంద్ర, కోరం రాకేష్, తొలెం నరేందర్, గుండెబోయిన బాలకృష్ణ, మంకిడి రాంబాబువారికీ కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాంకీ పూర్ణ, చందర్ రావు, శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు గుండు రాజేష్ పాల్గొన్నారు.

## మండలాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతా



**ప్రజాపక్షం/రాయపర్తి:** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపిస్తే పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో రాయపర్తి మండలాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాతానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జీ హను మాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మొరిపిరాల, ఆర్అండ్ఆర్ కాలనీ, పన్యా నాయక్ తండా, కిష్టపురం, వాంకుడొత్ తండా, పోతిరెడ్డి పల్లి, గ్రామాలలో ఊరురా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి డా॥ కడియం కావ్యకు అత్యధిక మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు రాహుల్‌గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీలు అమలు చేస్తున్నట్లు ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ నిర్మల్ ఎన్నికల బహిరంగ సభలో చెప్పటం దారుణమని.. మహిళలకు ప్రతి నెల రూ.2500 ఇస్తున్నట్లు చెప్పటం మహిళలను మోసగించటమేనని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. హామీల అమలుపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అమద్దాలు చెప్పటమే గాక రాహుల్‌గాంధీతో అబద్దాలు మాట్లాడిస్తున్నారని ఇది సిగ్గుచేటని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఆరుగ్యారంటీలు అమలు చేస్తున్నారంటున్నారని, సిఎం రేవంత్‌రెడ్డి 5 గ్యారంటీలు అమలు చేస్తున్నారని చెపుతున్నారని, కాని అమలవుతున్నది ఒక గ్యారంటి మాత్రమే నని హరీష్‌రావు అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తున్న ఆరుగ్యారంటీలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆరుగ్యారంటీ పథకాలపై తాను బహిరంగ చర్చకు సిద్దమని, సిఎం రేవంత్‌రెడ్డి చర్చకు వస్తారా అని సవాల్ విసిరారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తున్నట్లు చేప్పిన వారికి బహిరంగ క్షమాపణ చెప్పి ఓట్లు అడగాలని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ అబద్దాలు మాట్లాడి రాంగ్ గాంధీగా మారాడని హరీష్‌రావు ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ నిర్మల్ బహిరంగ సభలో మాట్లాడిని వీడియో క్లిపింగ్‌లు చూపించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 ఇస్తున్నట్లు చెప్పారని, తనకు రాష్ట్రంలో ఏ ఒక్కరి అకౌంట్లో పడలేదన్నారు. రైతుభరసాలో రైతులు,కౌలు రైతులకు 15 వేలు, ధాన్యం కింటల్‌కు 500 బోనస్ ఏవ్వరకి ఇవ్వలేదన్నారు. చేయుత కింద వృద్ధులకు 4వేల రూపాయలు ఎవ్వరికి ఇవ్వటం లేదన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు 5లక్షలు, ఇందిరమ్మ ఇండ్లు ఎవ్వరికి రాలేదన్నారు. గృహాలక్ష్మ పథకం ఒక్కటే పాక్షికంగా అమలవుతున్నట్లు తెలిపారు. దేశంలో పేదరికానికి మొదటి ముద్దాయి కాంగ్రెస్ అయితే..రెండవ ముద్దాయి బిజెపి అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



ప్రజా పక్షం/వెల్దుర్తిః ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు మారిచారా అంటూ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రశ్నించారు.మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారంను ఎమ్మెల్సీ యాదవరెడ్డితో కలిసి ఎమ్మెల్యే సునీతారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలో ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేశార అని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యం అవుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంను అభివృద్ధి పతంలో నడిపించారని ఆమె గుర్తు చేశారు.అనంతరం వెల్దుర్తి మండలంలోని కుకునూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గంలో ఈనెల8న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్‌షో కార్యక్రమం ఉంటుందని, నాయకులు, కార్యాకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గోని కార్యక్రమంను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి, మాసాయిపేట మండలాల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ రమేష్‌గౌడ్, వెల్దుర్తి మండల పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు గంగధార్, ఉపాధ్యక్షులు శ్రావణ్‌కుమార్, నాయకులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఈదురు గాలుల బీవత్సవానకి కుప్ప కూలిన గార్ల రైల్వే స్టేషన్




**ప్రజాపక్షం గార్ల :** మండల పరిదిలో ఈదురు గాలులు బీవత్సవం సృష్టించాయి. ఈదురు గాలుల బీవత్సవానికి రైల్వే స్టేషన్ పై కప్పు ఎగిరి పోయి గోడలు కూలిన పోయాయి, ఆ సమయంలో స్టేషన్‌లో ప్రయానికిలు ఎవరూ లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గార్ల మండలంలో ఆదివారం వీచిన ఈదురు గాలుల బీవత్సవానికి గార్ల రైల్వే స్టేషన్ పై కప్పు గోడల కూలిపోయాయి, గత కోన్ని రోజులుగా పలు రైళ్ళను రద్దు చేయడంతో ప్రయానికిలు ఎవరూ ఆ ప్రదేశంలో లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. గార్ల నుండి డోర్నకల్ వెళ్ళే ప్రదాన రోడ్డు పై పెద్ద పెద్ద వృక్షాలు పడిపోవడంతో వాహన దారులకు ఇబ్బందులు పడ్డారు. మామిడి తోటలలో కాయలు నేల రాలాయి. ఈదురు గాలులకు పంట నష్ట పోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తునారు.

## పార్లమెంట్ ఎలక్షన్ ప్రచారంలో దూసుకుపోతున్న హస్తం జోరు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** పార్లమెంట్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ దూసుకు పోతుంది. పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సిరాజేందర్‌రెడ్డిల ఆదేశానుసారం ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని, బొట్టు కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షులు రోజా సురేష్ నాయక్ ఆదివారం ప్రారంభించడం జరిగింది. మండలంలోని పాకాల, మొండ్రాయి, చెరువు ముందు తండా, నెల్లిబండ తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కొరకు మేనిఫెస్టో కార్యక్రమంలో ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను వివరిస్తూ వారు ప్రచారం చేయడం జరిగింది . ఈ సందర్భంగా రోజా సురేష్ నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ,బీజేపిలు గత పదేండ్లు అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అంటేనే కాంగ్రెస్ అని కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన లభిస్తుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కావున ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కడియం కావ్యని భారీ మెజార్టీతో గెలపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాకల గ్రామ కమిటి అధ్యక్షులు, కమిటీ మెంబర్స్, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే, మాట తప్పని కాంగ్రెస్ వల్లే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సీతా నగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ఇదివరకు పాలించిన టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని, 6 గ్యారంటీల్లో ఐదు పథకాలు ఇప్పటికే ప్రజలకు అందించిందని, మాట తప్పని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జహీరాబాద్ ఎంపీగా సురేష్ సెట్కార్ గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జైపాల్, హనుమయ్య, బేతయ్య, మల్లేశం, బేతయ్య తదితరులున్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండల పరిధిలోని చిల్వర్, అప్పాజీపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఆదివారం బిజెపిలో చేరారు. బిజెపి నాయకులు నరేష్, బేతయ్య ఆధ్వర్యంలో మైనార్టీలు, బిసి వర్గానికి చెందిన పలువురు కార్యకర్తలు ను జిల్లా బిజెపి నాయకులు బ్రహ్మం కాషాయ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ పేద ప్రజల కోసం పనిచేస్తుందని, పార్టీ సిద్ధాంతాలు, నచ్చి ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని బిజెపిలో చేరుతున్నారు. కేంద్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని, దేశాన్ని మరింతగా అభివృద్ధి పథంలో నడిపించే ఏకైక నాయకుడు మోడీ అని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బిబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో మౌలానా, అజిత్, అంబదాస్, మొగులయ్య, సాయిలు, శంకర్, శేఖర్, విష్ణు, లక్ష్మి, కుమార్, దుర్గ ప్రసాద్ తదితరులున్నారు.